ప్రజాశక్తి
సోమవారం 19 ఆగస్టు 2024

మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

పుట్టపర్తి ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ జరిగేనా..!

◆ కేంద్ర విమానయాన మంత్రి ప్రకటనతో సర్వత్రా చర్చ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పుట్టపర్తి ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ జరుగుతుందా అన్న చర్చ ప్రారంభమైంది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రాష్ట్రంలో కొన్ని విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్టు చేసిన ప్రకటనతో ఈ విమానాశ్రయంపై చర్చ మొదలైంది. అందులో ఈ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ నేపథ్యంలో పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి అంశం ముందుకొచ్చింది. ఇదే అనేక సందర్భాల్లో చర్చకొస్తున్నా తరువాత కదలిక ఉండటం లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగానున్న రామ్మోహన్ నాయుడే మంత్రిగానూ ఉండటంతో ఈసారి విమానాశ్రయాల్లో కదలికొచ్చే అవకాశాలున్నాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

2008 వరకు విమానాలు

పుట్టపర్తి విమానాశ్రయం 1990వ సంవత్సరం నవంబర్ 24వ తేదీన ప్రారంభించారు. అప్పట్లో అత్యవసర వైద్యసేవల నిమిత్తం దీన్ని ఏర్పాటు చేశారు. 7315 అడుగుల రన్‌వే కలిగిన ఈ విమానాశ్రశయం ప్రయివేటుదిగా ఉంది. 2005లో బెంగళూరు నగరానికి వారానికి మూడు సర్వీసులు నడిచేవి. 2006వ సంవత్సరం నుంచి ముంబాయి, చెన్నై నగరాలకు విమాన సర్వీసులను ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఆపరేట్ చేసింది. ఇదే కాకుండా డెక్కన్ కమిన్సుడే ఎయిర్‌లైన్స్ సర్వీసులు నడిచాయి. 2008 నుంచి పూర్తిగా సర్వీసులు రద్దు చేయబడ్డాయి. అప్పటి నుంచి విమానాశ్రయంకు ఎటువంటి విమానాల రాకపోకల్లేవు. ఎప్పుడునా ముఖ్యమంత్రులు జిల్లాకు విచ్చేసిన సమయంలో వచ్చేవిమానాలే ఉంటూ ఉన్నాయి.

మహర్ధశ వచ్చేనా

పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధిలో ఎటువంటి కదలిక వస్తుందో చూడాల్సి ఉంది. ప్రయివేటుగానున్న ఈ విమానాశ్రయంలో సత్యసాయి బాబా మరణం తరువాత నుంచి ముఖ్యులు కూడా ఇక్కడికి రావడం లేదు. దీంతో ఖాళీగా ఉంటూ వస్తోంది. దీన్ని ప్రభుత్వపరంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే రకమైన ప్రకటన 2016లోనూ వెలువడింది. అయితే కార్యరూపం దాల్చలేదు. దీన్ని పూర్తిస్థాయి కమర్షియల్ చేయాలంటే ఇప్పుడున్న రన్‌వే సరిపోదని, భూసేకరణ మరింత చేయాలన్న ప్రతిపాదనలూ అప్పట్లో వచ్చాయి. రైతుల నుంచి వ్యతిరేకత కూడా వచ్చింది. ఆ తరువాత దీనిపై దృష్టి లేకపోవడంతో ఆగిపోయింది. ఇప్పుడు దీని అభివృద్ధి ఏ రకంగా ముందుకు సాగనుందన్నది చూడాల్సి ఉంది.

ప్రజల గుండెల్లో 'గద్దర్' చెరగని ముద్ర

జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

ప్రజాశక్తి- అనంతపురం అర్బన్

ప్రజల గుండెల్లో ప్రజా గాయకుడు గద్దర్ చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బహుజన యువసేన సామాజిక న్యాయ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ డిపిఆర్‌సి సమావేశ మందిరంలో ఆదివారం ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ ఛైర్‌పర్సన్ పాల్గొన్నారు. మొదటగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో గద్దర పేరు చెరగని ముద్రగా నిలిచిందన్నారు. ఉద్యమం ఏదైనా సామాజిక స్పహ కల్పించే ఏ అంశం అయినా, గద్దర్ పాట గర్జించిన తీరు ప్రజలను మేల్కొల్పిందని తెలిపారు. సమాజానికి జానపద సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలు ముందుకు తీసుకు వెళ్ళడమే గద్దర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె డా॥వెన్నెలమ్మ, అరుణోదయ సాంస్కృతిక కళామండలి గౌరవ అధ్యక్షులు విమలక్క, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చెర్ల హరి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ టికెట్ చెల్లదంటూ బస్సు నుంచి దించేశారు..

బాధిత విద్యార్థి ఆవేదన

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

గోరంట్ల నుంచి బెంగుళూరుకు వెళ్లడానికి ఆన్‌లైన్ టికెట్ తీసుకుని బస్సులోకి ఎక్కితే ఆ టికెట్ చెల్లదని తనను బస్సులోనుంచి కిందికి దింపారని శశాంక్ అనే విద్యార్థి వాపోయాడు. ఈసందర్భంగా తనకు జరిగిన అన్యాయాన్ని బాధిత విద్యార్థి శశాంక్ స్థానిక విలేకరులకు వివరించాడు. కదిరి డిపోకు చెందిన కదిరి నుంచి బెంగళూరుకు వెళ్లే బస్సుకి బెంగుళూరుకు వెళ్లడానికి ఆన్ లైన్ ద్వారా బస్సు టికెట్ కొనుగోలు చేశానని శశాంక్ తెలిపారు. అయితే ఆ బస్సు గోరంట్లలోని ఆర్టీసీ బస్టాండ్‌కు రావల్సి ఉండగా ఇక్కడికి రాలేదన్నారు. దీంతో ఫోన్‌చేస్తే బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా మాట్లాడాడని చివరకు బస్సును ఆపాడని చెప్పారు. చివరకు బస్సు వద్దకు వెళితే ఆన్ లైన్ టికెట్ చెల్లదని చెప్పి తనను బస్సులో నుంచి దింపేశాడని వాపోయాడు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ కొనుగోలు చేయగా తనకు కేటాయించిన సీటులో మరొకరిని కూర్చోబెట్టుకున్నాడని ఆరోపించాడు. విద్యార్థికి జరిగిన అన్యాయంపై ఆర్టీసీ డీఎంను వివరణ కోరగా విద్యార్థి మరొక బస్సులో వెళ్లేలా ఏర్పాటు చేస్తామని, సంబంధిత డ్రైవర్‌పై విచారణ చేయించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జెవివి లక్ష్యం

జన విజ్ఞానవేదిక పెనుకొండ జోన్ కమిటీ ప్లీనరీలో వక్తలు

ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం జెవివి లక్ష్యం అని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఘనగిరి పాఠశాల ఆవరణంలో జనవిజ్ఞాన వేదిక పెనుకొండ జోన్ కమిటీ ప్లీనరీ సమావేశం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జాతీయజెండాను, జెవివి జండాను ఆవిష్కరించారు. అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ పెనుకొండ జెవివి జోన్ కమిటీ అనేక శాస్త్రవిజ్ఞాన అవగాహనా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. జిల్లా అధ్యక్షులు మహేంద్రరెడ్డి మాట్లాడుతూ సైన్సు ద్వారానే అభివద్ధి సాధ్యమన్నారు. మూఢ విశ్వాసాలు, నమ్మకాలను నిర్మూలించడానికి జనవిజ్ఞానవేదిక నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లా కార్యదర్శి ఆదిశేషు జోన్ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. మరింత ఉత్సాహంగా కారక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యదర్శి ఇమ్రాన్ ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నెల పుట్టపర్తిలో జరిగే జిల్లాస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరి , రామన్న , రాజశేఖర్, ఇలియాజ్, బాబా, మురళి, షౌకత్, జోన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-హిందూపురం

వయనాడ్ వరద బాధితుల సహాయార్థమై పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు విరాళాలు సేకరించారు. ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, సద్భావన్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ వరకు చిరు వ్యాపారస్తులు, హోటళ్లు, వీధి వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విరాళం ఇచ్చిన ప్రతి రూపాయి బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తోందన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ మొత్తాన్ని కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, రామకృష్ణ, రియాజ్, రెహమాన్, శ్రీధర్, శీన, మోహన్, ఆటో యూనియన్ రామకృష్ణ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో విరాళాలు సేకరిస్తున్న నాయకులు

డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి

◆ అతివేగం, మద్యపానం ప్రమాదకరం

◆ రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు

◆ జిల్లా రవాణాశాఖ అధికారి ఎన్. కరుణ సాగర్ రెడ్డి

ఎన్.కరుణసాగర్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ద్విచక్ర వాహనం మొదలుకొని ఇతర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్.కరుణ సాగర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించిన వాటిని అతిక్రమించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. లైసెన్స్ లేకుండా, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనాల కండీషన్ లేకపోవడం తదితర కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. 18 ఏళ్ళు నిండని, పరిపక్వం లేని పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరం. ఇలాంటి వాటిని అరికట్టడానికి ప్రభుత్వం జిల్లా రవాణా శాఖ అధికారి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ శాఖ ద్వారా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్నాం'. అని జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్.కరుణసాగర్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన పలు విషయాలను పంచుకున్నారు.

ప్రశ్న : డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే నిబంధనలు ఏమిటి.?

ఎంవిఐ : తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. వాహనం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్ అవుతంది. మొదటగా రవాణా శాఖ కార్యాలయం నుంచి ఎల్ఎల్ఆర్ లైసెన్స్ ఇవ్వస్తారు. నెలరోజుల తరువాత మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వాహనం నడిపే విధానాన్ని పరీక్షిస్తారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేస్తారు. ఒక్క లైసెన్స్ పొందడానికి మాత్రమే కార్యాలయానికి రావాల్సి ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్, పుట్టిన తేదీ, 18 ఏళ్లు నిండినట్లు ఏదైనా గుర్తింపు కార్డు నకలును దరఖాస్తుకు జత చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న:వాహన తనిఖీల్లో మీ శాఖ అధికారులు ప్రధానంగా గుర్తించే అంశాలు ఏమిటి.?

ఎంవిఐ : మా శాఖ అధికారులు తనిఖీల్లో ప్రధానంగా వాహనాల లైసెన్స్, పర్మిట్, ఫిట్నెస్, టాక్స్ చెల్లింపు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవా అనే అంశాలను పరిశీలిస్తారు. ఇందులో ఏది లేకున్నా జరిమానా విధిస్తాం. లైసెన్స్ లేకుంటే రూ.5వేలు జరిమానా కట్టాలి. వాహనాలకు తప్పనిసరిగా బీమా చేయించి ఉండాలి. వాహనాల ఫిట్‌నెస్‌పై ప్రతి రెండేళ్లకు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలి. మా శాఖ అధికారులు రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేస్తుంటారు. వాహనాల కెపాసిటీ మించి లోడింగ్ ఉన్న వాహనాలకు అపరాధ రుసుం వసూలు చేస్తాం. వాహన పన్ను కట్టకున్నా కేసు నమోదు చేస్తాం.

ప్రశ్న:జిల్లాలో ఎన్ని రవాణా శాఖ కార్యాలయాలు ఉన్నాయి.? ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి.?

ఎంవిఐ: జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరంలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు మా శాఖ అధికారులు పరిశీలిస్తారు. వాహనాల ప్రమాదాలు, నివారణ చర్యలపై నెలకు ఒకసారి పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ఉంటాం. ఇది నిత్యం జరిగే ప్రక్రియ. దీనిని కొనసాగిస్తూ తగిన సూచనలు ఇస్తుంటాం. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి. లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, అతివేగంతో వాహనాలు నడపరాదని, వారిలో చైతన్యం కలిగిస్తుంటాం.

ప్రశ్న:ఏడాదికి జిల్లాలో ఎన్ని వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతాయి.? వాహన యజమానులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి.?

ఎంవిఐ : ఏడాదికి సుమారు పదివేల వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతూ ఉంటాయి. వాహనదారులకు నియమితులయ్యే డ్రైవర్లకు లైసెన్స్ ఉందా లేదా అన్నది యజమానులు గ్రహించాలి. కచ్చితంగా వాహనం రిజిస్ట్రేషన్ చేసి ఉండాలి. ప్రమాదాల బీమా చెల్లించి ఉండాలి. పర్మిట్, ఫిట్‌నెస్, వాహనాలకు కలిగి ఉండాలి. వాహనం కెపాసిటీ బట్టి ప్రీమియం చెల్లించి ఉండాలి. ఇవన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా యజమానులు చూసుకోవాల్సి ఉంటుంది. వీటిపై మా శాఖ కు సహకరించాలని కోరుతున్నాం.

ప్రశ్న : సిబ్బంది కొరత ఉందా.? జిల్లా కేంద్రంలో మీ కార్యాలయం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు.?

ఎంవిఐ : సిబ్బంది కొరత అంటూ ఏమీ లేదు. ఉన్న సిబ్బందితోనే కొనసాగుతోంది. పుట్టపర్తి నూతన జిల్లా కావడంతో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ప్రధాన కార్యాలయం హిందూపురంలోనే కొనసాగుతోంది.

రాష్ట్రస్థాయి పోటీలకు గుడిబండ విద్యార్థి

ప్రజాశక్తి - గుడిబండ

కొడిగెనహళ్లి ఏపీఆర్జేసీ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుడిబండ మండలం చిగతుర్పి గ్రామానికి చెందిన వినయ్ కుమార్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం హిందూపురం పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వినయ్‌కుమార్ రాష్ట్రస్థాయిలో జరిగే యోగ పోటీలకు ఎంపికైనట్లు వినయ్ కుమార్ తండ్రి భోజరాజు తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 46 వ హ్యాండ్‌బాల్ పోటీల విజేతలకు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే

నేడు మంత్రి సత్యకుమార్ ధర్మవరం రాక

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సోమవారం ధర్మవరం రానున్నారు. ధర్మవరం పట్టణంలో నిర్వహించే ప్రభుత్వ, ప్రయివేటు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల సిఎస్ బి కళ్యాణమంటపంలో రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ హై స్కూల్ మైదానము నందు గొర్తి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నారు. అనంతరం 6 గంటలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ రోడ్డు మార్గాన బెంగళూరుకి వెళ్తారు. దీంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒకరోజు ధర్మవరం పర్యటన ముగుస్తుంది.

మూర్ఛవ్యాధి చికిత్సాశిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

జెవివి ఆధ్వర్యంలో మూర్ఛవ్యాధి గ్రస్తులకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఆదివారం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులోని ఆల్ హి లాల్ పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఇటి. రామ్మూర్తి 152 మంది మూర్ఛ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి రెండు నెలలకు సంబందించిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్ఛ వ్యాధిగ్రస్తులు నీళ్ళ, నిప్పు వద్దచ ఎత్తైన ప్రదేశాల్లోచ యంత్రాల వద్ద సంచరించరాదన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని నియంత్రించ వచ్చునన్నారు. ఈ వైద్య శిబిరంలో జెవివి నాయకులు రామకృష్ణ, జిఆర్. శ్రీనివాసులు, మురళీమోహన్, ప్రభాకర్, నాగరాజు గుప్త, ఉగ్రప్ప, అబ్దుల్ హక్, మంజునాథాచారి, విశ్వనాథాచారి, సుబ్రమణ్య నాయక్ తదితరులు సేవలు అందించారు.

రోగులకు మందులను పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

వ్యవసాయ విస్తరణాధికారుల జిల్లా సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఎన్నికలు ఆదివారం పుట్టపర్తి మండల వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా వై ప్రభాకర్ రెడ్డి రమణారెడ్డి హాజరై ఎన్నికలను సక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షునిగా ఎం ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా టి రియాజ్, జిల్లా కోశాధికారిగా సిపి మల్లికార్జున, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కెవి. రంగాచారిని ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

ప్రజాశక్తి - కదిరి టౌన్

నిరుద్యోగులు యువత జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపేందుకు కృషి చేస్తోందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు . కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కదిరి మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న స్పేస్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని ఆర్. మరువపల్లి గ్రామంలో ఉన్న చిన్నమంతురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాల నాయుడు (65) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి సవిత ఆదివారం గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరహరి, చంద్ర మౌళి, వెంకటరామిరెడ్డి, అశ్వర్థనారాయణ, నరసింహులు, మంజు, పవన్ కుమార్, శ్రీనాథ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రొద్దం

రొద్దం ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేక ఇంటిలోనే ఉన్నాడు. ఈవిషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో మొదట మండల నాయకులు స్పందించారు. ఈ విషయం మంత్రికి తెలియడంతో ఆమె వెంటనే ఆదివారం అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేష్ వైద్య ఖర్చులకోసం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నరహరి, రొద్దం మాజీ సర్పంచి అశ్వర్థ నారాయణ, డీలర్ సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

హిందూపురం, చిలమత్తూరులో నిరసనలు

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు మండల నాయకులు కుళ్లాయప్ప, శ్రీరాములు డిమాండ్ చేశారు. వైద్యవిద్యార్థినిపై జరిగిన ఘాతుకానికి నిరసనగా ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన ఘాతుకం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. వైద్యురాలి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ లక్ష్మీపతి, సర్పంచి గోవింద్, శ్రీనివాసులు, లక్ష్మీ నాయక్, మణి, కమలమ్మ, హైదర్ వలీ, ఆనంద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : కోల్‌కతాలో డాక్టర్ మౌమిత అత్యాచారానికి, హతకు కేంద్ర, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణలు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఎం కాలనీలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జూనియర్ డాక్టర్ మౌమితాను కొద్దిమంది సామూహిక అత్యాచారం చేసి, అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. ఈ దారుణ ఘటనకు కేంద్రం, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ సంఘటనపై సిబిఐ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. బెంగాల్ ప్రభుత్వం ఆధారాలు తారుమారు చేసే పనిలో ఉన్నట్లు అనుమానం వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడే డాక్టర్లకు దేశంలో రక్షణ కరువైందన్నారు. డాక్టర్లపై దాడులు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ల భద్రత, రక్షణకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు రామాంజనేయులు, గుడిసె వాసులు నాజియా, శశికళ, హర్షియా, శాంతమ్మ, కీర్తి, ఆంజనేయులు, అనిత తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. చిలమత్తూరు మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు నందిసర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. నిందితులను శిక్షించాల్సిన ప్రభుత్వం నిరసన కార్యక్రమాలలో పాల్గొంటే ఇక నిందుతులను ఎవరు శిక్షిస్తారని ప్రశ్నించారు. ట్రైనీ వైద్యురాలు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, విశ్వనాథ్ రెడ్డి, నరసింహులు, మంజునాథ్, రహంతుల్లా, యాస్మిన్ మాబ్జాన్, రియాజ్, అబ్బాస్, చందు, నాగమణి, నరసింహప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పాలసముద్రంలో కాలనీలో వ్యవసాయ సిపిఎం కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, పల్లె ఆంజనేయులు, సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, కాలనీవాసులు నంజుండప్ప, ముత్యాలప్ప, భాస్కర్, బాబా, అంజనాదేవి, శాతాంజ్, వెంకటలక్ష్మమ్మ, పార్వతమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

గోరంట్లకు చెందిన మహిళ ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. పట్టణానికి చెందిన నందు ఆయన భార్య మంజు శివాలయం సమీపంలో ఎల్లమ్మ ఆలయం వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఇంటిలో ఉన్నారు. ఈ నేపథ్యలో మంజు (26) ఆదివారం ఉ యాసిడ్ తాగింది. ఈ విషయాన్ని అదే గ్రామంలో ఉన్న తన చెల్లెలుకు ఫోన్ చేసి చెప్పింది. దీంతో వారు వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న మంజును ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం, అక్కడ నుంచి బెంగళూరుకు తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలు మంజుకు ఎనిమిదేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. తన తల్లి మృతితో వారు చేస్తున్న రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

పిడుగుపాటుకు 23 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని తుమ్మల బయలు పంచాయతీలోని పోతినేపల్లి పరిసరప్రాంతంలో పిడుగుపాటుకు అదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి వెంకటరమణకు చెందిన 23 గొర్రెలు మృతిచెందాడు. వెంకటరమణ ఆదివారం తన గొర్రెలను మేత కోసం అడవికి తీసుకెళ్లాడు. ఈసందర్భంగా వర్షం రావటంతో గొర్రెలు చెట్టు కిందకి వెళ్లాయి. అదే సమయంలో ఒక్కసారిగా పిడుగుపడి పెద్ద శబ్దం వచ్చింది. దీంతో చెట్టు కింద ఉన్న 23 గొర్రెలు, ఒక ఆవు మృతిచెందాయి. దీంతో తనకు నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. పేదవాడైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

మృతిచెందిన గొర్రెలు

హిందూపురంలో చోరీలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో దొంగలు శనివారం రాత్రి రెండు వేర్వేరు చోట్ల చోరీకి పాల్పడ్డారు. రైల్వే రోడ్డులోని బట్టల దుకాణం షట్టర్ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. అదేవిధంగా ధనలక్ష్మి రోడ్డులో సాంసంగ్ సెల్ ఫోన్ షో రూమ్ షట్టర్ పగలగొట్టి షో రూమ్ లోకి చొరబడ్డ దొంగలు నగదు, సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. నలుగురు వ్యక్తులు కారులో వచ్చి సాంసంగ్ షోరూమ్‌లో దొంగతనానికి పాల్పడినట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఎంత నగదు దోచుకెళ్లారు, చోరీ అయిన సెల్‌పోన్ల విలువ ఎంత అన్నది యజమానులు తెలియజేయాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. పట్టణ నడిబొడ్డున రెండు చోట్ల దొంగలు చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. దొంగలు కొద్దిరోజుల క్రితమే రిటైర్డ్ డిఎస్ పి దివాకర్ ఇంట్లో కూడా చోరీకి పాల్పడ్డారు. అయినా ఇప్పటికీ పోలీసులు దొంగలను అరెస్టు చేయలేదు.

దుకాణం షెట్టర్ పగులగొట్టిన దృశ్యం

మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రోడ్డు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

మండలంలోని బూచేపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంత్రి సవితకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టగుండ్ల పల్లి పంచాయతీ బుచేపల్లికి ఏ ప్రభుత్వం వచ్చిన రోడ్డు నిర్మించలేదని అన్నారు. విద్యార్థులు, ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో నైనా రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1991-92సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో సమావేశమయ్యారు. 32సంవత్సరాల తరువాత ఒకే చోట చేరి ఒకరినొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, కుల్లాయి రెడ్డి, ఇమామ్ షరీఫ్, చిన్న రమణ, నరసమ్మ, మురళి, చంద్ర నారాయణను సత్కరించారు.

అప్పటి తమ గురువులతో పూర్వవిద్యార్థులు

In The Court of The Pri.District Judge, Ananthapuramu
O.S. No:114/2017

Between :
P.Uttamma ...**Plaitiff**
And
Eeti Subbarayudu died by.L.Rs
Eeti Lakshmi Narasu and others ...**Defendants**

Notice to Respondant No:7,8,9 & 10

D7:E.T.Anitha W/o E.T.Anjineyulu
D8:E.T.Priyanka D/o E.T.Anjineyulu
D9:E.T.Jayasri D/o E.T.Anjineyulu
D10:E.T.Chaitanya sri D/o E.T.Anjineyulu
All are R/at Gajjareddypalli Village, Kadiri Town, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 27/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
G.PADMAJA, Advocate, Ananthapuramu.

In the Court of the Ist Additional Senior Civil Judge At Ballari
M.V.C.No. 150/2022

Between:
G.H.Mallikarjuna ... **Petitioner**
And
Ramesh.K and Others ... **Respondents**

Notice

To,

Respondent No.1:
Ramesh.K Son of K.Venkata Ramudu, Aged about 47 years Driver of car beg No. KA-14/MW-7029 R/o 3-310-20C, Nallaguta Street, Kadiri, Ananthapuramu District.

Respondent No.2:
Poola Shiva Kumar S/o Poola Srinivasulu, Aged about 29 years, Owners of car beg No.KA-14/MW-7029 R/o #121, Sonnapanahalli Bettahalsur Cross, Jala Hobli, Bengaluru - 562157.

WHEREAS, the above named petitioner has filed the above claim petition against you and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the sustained grevious nature of factures and injuries by the petitioner by name **G.H.Mallikarjuna S/o G.H.Hampana Gouda** which took place on 19-11-2020 at about 7.30 P.m. on N.H.63 road, near Maremma Temple, near Joladarshi village, Ballari taluk and District.

You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 3/9/2024 at about 11-00a.m. in the fore-noon before this court to show cause against the above petition, failing which the petition will be heard and determined ex-parte.

Give under my hand and seal of the court on this 7th day of August 2024.

(By order of the Court)

H.Aswath Reddy Advocate for Petitioner, BALLARI.
"Chief ministerial officer"Prl. sr CJ & CJM COURT"BALLARI

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

విద్యతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. యుటిఎఫ్ సర్వోత్సవాల సందర్భంగా సీనియర్ నాయకులు, రిటైర్డ్ పిఎస్‌హెచ్ఎం జి.రామాంజనేయులు జ్ఞాపకార్థం పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయులు క్రీడలు పట్ల ఆసక్తి చూపితే విద్యార్థులు ఆ క్రీడలలో రాణిస్తారని అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50 ఏళ్లు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు చేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి హెచ్. బాబు, టోర్నమెంట్ కన్వీనర్ జీసీ నరేష్, జిల్లా కార్యదర్శులు తహీర్ వలి , శివ శంకర్, లక్ష్మి నారాయణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేశ్వర్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, జి రామేష్, గంగాధర్, ఉపేంద్ర , మారుతీ, శేషాద్రి, ఆదిజినేష్, నరసింహులు, జన విజ్ఞాన వేదిక నాయకులు మహేంద్రా రెడ్డి, అదిశేషు, హరి, మాజీ జడ్పీటీసీ నారాయణ స్వామి, శ్రీనివాసులు, శ్రీ రాములు యాదవ్, త్రివేంద్ర, సర్పంచి సూరి, టీడీపీ నాయకులు తదితరులు, వివిధ మండలాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ క్రికెట్ టోర్నీ ముగింపు సమావేశంలో మంత్రి సవిత

విజేతల బహుమతి ప్రదానోత్సవంలో మంత్రి, సవిత, యుటిఎఫ్ నాయకులు

ఒత్తిడిని తగ్గించుకోవాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఒత్తిడిని తగ్గించి మనోబలం, ఉత్సాహాన్ని నింపడం కోసం ధర్మవరం ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి సిరికల్చర్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పట్టణంలోని సత్యకృప డిగ్రీ కాలేజీలో రవిశంకర్ గురువు రూపొందించిన ఆత్మవిశ్వాసం ఎలా పెంపొందించుకోవాలి , ఒత్తిడిని ఎలా జయించాలి , మనోబలం , ఉత్సాహం , క్రమశిక్షణ తదితర విషయాలపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ధర్మవరం పట్టణం లో యువత కోసం మొట్ట మొదటి సారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్దారెడ్డి, ధర్మవరం ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు మణికంఠ, శ్రీకాంత్‌చ వెంకటనారాయణ, మల్లయ్య, ప్రమీల, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో విద్యార్థులు, అధికారులు

రక్తదానంతో ప్రాణదానం : టిడిపి

ప్రజాశక్తి - గుడిబండ

రక్తదాతలే ప్రాణదాతలు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పేర్కొన్నారు. గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్. మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ న్యాయవాది శివకుమార్, ఎంపీటీసీ శశిధర్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, గుడిబండ మండల చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు నాగరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, మడకశిర పట్టణ అధ్యక్షులు యశ్వంత్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో నాయకులు, యువకులు, వైద్యసిబ్బంది

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో నీరు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ మండలం మహదేవ పల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద రోడ్డు పూర్తిగా శిథిలమైపోయింది. మోకాలు లోతులో నీరు నిలబడి వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సమయంలో ఆరహదారి లో వెళుతున్న మంత్రి గమనించారు. తక్షణం తన కాన్వాయ్ ను రహదారి పక్కన ఆపి ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి మహదేవపల్లి రైల్వే అండర్ పాస్ దుస్థితిని వివరించారు. తాను ఉండగానే రోడ్డు మీదున్న నీటిని తోడించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ఆర్ అండ్ బి అధికారులు హుటాహుటిన రహదారిపై ఉన్న నీటిని ప్రొక్లయిన్ సాయంతో తోడించారు.

కాలువ ఎత్తు పెంచి సమస్య పరిష్కరిస్తాం

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలోని వరలక్ష్మి థియేటర్ వెనక ఉన్న ఇరిగేషన్ కెనాల్ ఎత్తును పెంచి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కాలువ చిన్నదిగా ఉండటంతో వర్షపు నీరు, డ్రయినేజీ నీరు వీధుల్లోకి వెళ్లిపోతూ ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు మంత్రి ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మంత్రి ప్రతినిధులు హరీష్, మల్లికార్జున వెంటనే స్పందించి, మునిసిపల్ కమిషనర్ రామ్ కుమార్‌తో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ ఎత్తు, వెడల్పు పెంచడానికి అవసరమైన మరమ్మతుల అంచనాను సిద్ధం చేయాలని కోరారు. ఆ అంచనాను మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కెనాల్ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

బదిలీ సిఐకి సన్మానం

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు అప్ గ్రేడ్ సిఐగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న సిఐ రాజా రమేష్‌ను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా డీఎస్పీ వాసుదేవన్ మాట్లాడుతూ సిఐ రాజారమేష్ చేసిన సేవలను కొనియాడారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణలో రాజా రమేష్ తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ప్రతి అధికారికి బదిలీ తప్పనిసరి అన్నారు. అలాగే బదిలీపై వెళ్లనున్న డీఎస్పీ వాసుదేవన్‌ను కూడా పోలీసులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్లా, జీవాల నాయక్, పోలీసులు హర్ష, శివ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు సమస్యను విన్నవిస్తున్న మహిళ

ప్రజాశక్తి - మడకశిర

ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం నుంచి పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజ్, సిసి రోడ్లు తదితర వాటిపై దృష్టి సారించారు. ఏ వార్డులో ఏ సమస్య ఉందో అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఒకటవ వార్డు శివాపురంలో శ్మశాన వాటికకు దారి, వీధి దీపాలు, తాగునీటికి బోరు తవ్వించాలని ప్రజలు కోరగా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 4వ వార్డులో తాగునీటి సమస్యపై కౌన్సిలర్, ప్రజలతో చర్చించిన ఎమ్మెల్యే. పరిష్కరించాలని మునిసిపల్ ఏఈ మురళీధర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాశంకర్, తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెనుకొండ

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు ఎంపీ పార్థసారధిని కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు ఆదివారం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ కు గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెంబర్ 117,128 లను రద్దు చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఇంగ్లీష్ మాధ్యమంలోనే కాకుండా తెలుగు మాధ్యమాన్నిసమాంతరంగా కొనసాగించాలని సీబీఎస్ఈ సిలబస్ లోనికి మార్చిన పాఠశాలలను తిరిగి స్టేట్ సిలబస్ లోనికి మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ కుమార్, నాయకులు కోడూరు శ్రీనివాసులు, ఆర్. చంద్ర, పివి. మాధవ బీకే ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : 117చ 128 జీవోలను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆసంఘం నాయకులు ఆదివారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరకు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను మంత్రి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండల పరిధిలోని వైబిహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి శనివారం వైబి హళ్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఆదివారం పాఠశాల ఆవరణంలో బోరుబావి తవ్వకాన్ని చేపట్టారు. సమస్య విన్నవించిన 24గంటల లోపే పరిష్కారానికి చర్యలు తీసుకోవటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బోరుబావి తవ్వుతున్న దృశ్యం

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - బత్తలపల్లి

సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని ధర్మవరం రూరల్ సిఐ ఎన్.ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఉద్యోగ బాధ్యతలు. స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు సంబందించిన పోలీసు సిబ్బందితో సమీక్షలు నిర్వహించి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం దర్మవరం వెళ్లి డీఎస్పీ టి.శ్రీనివాసులును కలిశారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ

ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రతి పోలీసు అధికారికి బదిలీ తప్పదని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. స్థానిక వన్‌టౌన్ సిఐగా కొనసాగిన సుబ్రమణ్యం బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఆయనకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ శ్రీనివాసులు, టూటౌన్ సిఐ అశోక్ కుమార్, రూరల్ సిఐ ప్రభాకర్, ఎస్‌ఐలు శ్రీనివాస్, నరేంద్ర, పోలీసు సిబ్బంది హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సుబ్రహ్మణ్యం ఎంతో కృషి చేశారన్నారు. సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ధర్మవరం అంటే చాలా క్లిష్టమైన ప్రాంతమని అన్నారు. కాని ఇక్కడ ప్రజలు ఎవరి పనులు వారు చేసుకుంటూ ప్రశాంత జీవితం గడుపుతున్నారని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులతోపాటు పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు బదిలీ సిఐ సుబ్రహ్మణ్యంను ఘనంగా సన్మానించారు.

సిఐను సన్మానిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పాముదుర్తి గ్రామంలో ప్రభాకర్ తల్లి గంగమ్మ మృతిచెందడంతో పల్లె రఘునాథరెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కష్టాపురంలో మృతిచెందిన చంద్రశేఖర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఇటీవలే మృతిచెందిన అదే గ్రామానికి చెందిన వాల్మీకి నరసింహుడు, ఈడిగ రామ్మోహన్, మాల సుందరయ్య, సూర్యనారాయణ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం సిద్ధరాంపురం గ్రామంలో తలారి చంద్రమోహన్ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, నాయకులు వెంకటనారాయణ రెడ్డి, గంగాధర్, సుబ్బారెడ్డి, కృష్ణమూర్తి, మాజీ సర్పంచి నారాయణస్వామి, వెంకటరాముడు, నరేష్, లింగప్ప గారి పల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని పరిరక్షించడంలో పోలీసుల భాగస్వామ్యం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలో ప్రకృతిని పరిరక్షించి, చెట్లను సంరక్షించేందుకు పోలీస్ శాఖ భాగస్వామ్యం ఉంటుందని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. ఈ మేరకు ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ శంకర్‌నారాయణ, ఐటిడిపి నియోజకవర్గ నాయకుడు జయప్రకాష్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ. బేకరీ నాయుడు తదితరులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీతో ప్రకృతి పరిరక్షణపై విన్నవించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద పెద్ద వృక్షాలను, అడవులను నరికి అక్రమంగా తరలిస్తున్నారని, అలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ ప్రకృతిని విధ్వంసం చేయకుండా అరికట్టేందుకు పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

ఎస్పీకి పూలమొక్క అందజేస్తున్న నాయకులు